క్లుప్తంగా

## దేవరపల్లి సీఐగా బాలసురేష్‌బాబు


బాధ్యతలు స్వీకరించిన బాలసురేష్ బాబు

దేవరపల్లి: స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పి.బాలసురేష్‌బాబు నియమితులయ్యారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఏలూరు జిల్లా నూజివీడు నుంచి దేవరపల్లికి బదిలీపై వచ్చారు. గురువారం ఆయన ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గతంలో సీబీడీ సీఐగా, కుక్కునూరు, జంగారెడ్డిగూడెం సీఐగా విధులు నిర్వహించారు. ఇప్పటి వరకు ఇక్కడ సీఐగా పనిచేసిన కె.రామకృష్ణ నూజివీడుకు బదిలీ అయ్యారు. స్థానిక ఎస్సై కె.శ్రీహరిరావు, సిబ్బంది సీఐ బాలసురేష్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సంకల్పంతో విద్యార్థులకు లైఫ్ స్కిల్స్


ఆటలు,పాటల ద్వారా జీవననైపుణ్యాలు తెలియజేస్తున్న డేనియల్ థామస్

నల్లజర్ల: ప్రభుత్వం ప్రారంభించిన సంకల్పం కార్యక్రమంతో విద్యార్థులకు ఎంతో ప్రయోజకరమని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఉపయోగపడుతుందని జిల్లా స్కూల్ ఫెసిలిటేటర్ డేనియల్ థామస్ అన్నారు. గురువారం ఆయన పోతవరం జెడ్పీ హైస్కూలులో సంకల్పం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆటలు, పాటల ద్వారా లైఫ్ స్కిల్స్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు నేర్చుకుంటున్న జీవన నైపుణ్యాలు తద్వారా తమక్లిష్ట సమస్యలు పరిష్కరించుకుంటున్నట్టు ఆయన వివరించారు. ప్రధానోపాధ్యాయులు గోపి గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయిని కమలాదేవి, ఉపాధ్యాయుడు మోహన్‌రాజు, సీఆర్పీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దొండపూడి రోడ్డు పరిశీలన


రోడ్డు పనులను పరిశీలిస్తున్న మంత్రి వనిత

గోపాలపురం: గోపాలపురం మండలం దొండపూడి రోడ్డు నిర్మాణ పనులను గురువారం రాష్ట్ర హోం, విపత్తుల శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత పరిశీలించారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు మంత్రి వనిత చొరవతో రూ.2.50 కోట్లు మంజూరు చేయించారు. అనంతరం గత నాలుగు రోజులుగా నిర్మాణ పనులు చేపట్టి సుమారు 4 కిలోమీటర్లు రోడ్డు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఆమె పరిశీలించారు. మరో 10 రోజుల్లో రోడ్డు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు.

## నేడు మల్లేశ్వరుని మహా కుంభాభిషేకం


మల్లేశ్వరంలో కపిల మల్లేశ్వరస్వామివారు

పెరవలి: మల్లేశ్వరంలో వేంచేసి ఉనర్న కపిల మల్లేశ్వర స్వామి వారికి మహా కుంభాభిషేకం శుక్రవారం నుండి మూడో తేదీ వరకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు పూర్తి చేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. తుని తపోవనం పీఠాదిపతి సచ్చిదానంద సరస్వతి స్వామీజీ, చాగంటి కోటేశ్వరరావుల సమక్షంలో పూజ్యం విశ్వనాథశర్మ, వెలవలపల్లి సోమేశ్వరశర్మ పర్యవేక్షణలో ఈ మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారీ అన్న సమారాధన ఏర్పాట్లు చేసినట్టు వివరించారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం


విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంఈఓ శ్రీనివాసరావు

గోపాలపురం: దొండపూడి మండల పరిషత్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థి గున్నూరి అజిత్ ఊపిరితిత్తులు, లివర్ సమస్యలతో బాధపడుతున్నాడు. పేదరికంతో వైద్య ఖర్చులకు ఆకుటుంబం ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు కలసి గురువారం రూ.1,55,600 సేకరించి అందజేశారు. దాతలు హెల్పింగ్ హ్యాండ్స్, ఆజాన్ వెల్ఫేర్ అసోషియేషన్, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయుల, విద్యార్థులు సేకరించిన నగదును మండల విద్యాశాఖ అధికారి జి.శ్రీనివాసరావు అందజేశారు. సర్పంచ్ మల్లిపూడి అచ్చిబాబు, ఎంపీటీసీ మారాజు రాజేష్, బైరవస్వామి, యూటీఎఫ్, ఏపీటీఎఫ్, సీఆర్పీ కొయ్య నాగరాజు పాల్గొన్నారు.

# పేదింట్లో వేడుక.. ప్రభుత్వ కానుక

- వైఎస్సార్ కల్యాణమస్తు పథకంతో ఆర్థిక సాయం
- రెట్టింపైన నగదు ప్రోత్సాహం
- ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ కుటుంబాలకు మరింత చేయూత

నిడదవోలు: జీవితంలో మరుపురానిది వివాహ బంధం. పెళ్లి చేసి చూడు ఇళ్ళు కట్టి చూడు అని మన పెద్దలు ఏనాడో చెప్పారు. ఈ రెండు కార్యాక్రమాలు చేపట్టాలంటే పేదలకు చేయలేని, మోయలేని భారం. ఈ రెండు కార్యాలు చేసిన కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బందులు ఉంటాయి. ప్రస్తుతం ఆడపిల్లలకు పెళ్లి చేయాలంటే పేద కుటుంబాలకు భారంగా మారుతోంది. ఎంత తక్కువ ఖర్చుతో వేడుక నిర్వహించాలన్నా పెళ్లికి బంగారం, తాళి బొట్టు, నూతన దుస్తులు, భోజనాలు, పెళ్లి మంటపం ఇలా పెళ్లి భజంత్రీలు మోగే వరకు ఖర్చులు చేయాల్సి వస్తుంది. ఈనేపథ్యంలో పేద కుటుంబాలు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పు తెచ్చి దాన్ని తీర్చలేక జీవితాంతం సతమతమవుతున్నారు. ప్రజా సంకల్ప యాత్రలో కళ్లారా చూసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలను దృష్టిలో పెట్టుకుని వైఎస్సార్ కల్యాణ మస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాలను అమలు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు కులలాంతర వివాహం పథకం ద్వారా పేద నవవధూవరులకు అందించే సాయాన్ని టీడీపీ కంటే రెండింతలు పెంచారు. గత టీడీపీలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టి అరకొరగా పెళ్లి కానుక అందించారు. అదీ కూడా సవా లక్ష నిబంధనలతో ఎవరికి సరిగ్గా అందించలేదు. ఈనేపథ్యంలో ప్రభుత్వం వైఎస్సార్ కల్యాణమస్తు పేరుతో అందించేందుకు నిర్ణయించారు. తద్వారా ఆడ పిల్లల తల్లిదండ్రులకు ఆర్థిక భరోస కల్పించేందుకు పథకాన్ని రూపకల్పన చేశారు. ఏటా నాలుగు సార్లు పేద వధూవరులకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటికే మూడు దఫాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పేద లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించారు.

### పథకానికి మార్గదర్శకాలు

వివాహం జరిగి నెల రోజుల లోపు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలి, వధూవరులు ఇద్దరూ పదో తరగతి ఉత్తీర్ణులైయుండాలి. ఏపీ రాష్ట్ర నివాసితులై ఉండాలి. వివాహం ఏపీలోనే చేసుకోవాలి. వివాహ తేది నాటికి వధువుకు 18, వరుడుకి 21 సంవత్సరాలు నిండి ఉండాలి. వరుడు ఇతర రాష్ట్రాలకు చెందిన వాడైనా, వధువు మాత్రం ఏపీకి చెందిట్లయితే పథకం వర్తిస్తోంది. భర్త చనిపోయిన స్త్రీకి అయితే రెండో వివాహం కూడా అర్హురాలే. కుటుంబ ఆదాయం పల్లెల్లో అయితే రూ.10,000, పట్టణాల్లో అయితే రూ.12,000 మించకూడదు. కుటుంబం భూమి మాగాణి 3 ఎకరాలు, మెట్ట అయితే రూ.10 ఎకరాలు, రెండు కలిపి పది ఎకరాలు మించకూడదు. కుటుంబంలో ఏ వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగి, ప్రభుత్వ పింఛనుదారులు ఉండకూడదు

### తగ్గిన భారం



వైఎస్సార్ కల్యాణమస్తు పథకంతో ఆడ పిల్లల తల్లిదండ్రులకు పెళ్లిభారం తగ్గుతోంది. సీఎం జగన్ మోహన్‌రెడ్డి సొంత అన్నలా పేద కుటుంబాలను ఆదుకుంటున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లలకు ఆర్థిక సాయం అందుతోంది. నేను కులాంతర వివాహం చేసుకున్నాను. దీంతో నాకు రూ.75 వేలు మంజూరు చేశారు. ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయాయి. ఎంతో సంతోషంగా ఉన్నా.జగనన్నకు కృతజ్ఞతలు

-బి. సత్య, లబ్ధిదారురాలు, నిడదవోలు

### ఎంతో ఆనందం



పాదయాత్రలో ప్రజల కష్టాలను దగ్గరుండి చూసిన సీఎం జగన్ ఇచ్చిన మాటను తప్పకుండా నెరవేర్చుతున్నారు. పేద కటుంబాల్లో ఆడపిల్లలకు పెళ్లి చేయాలనంటే తలకు మించిన భారం. మాలాంటి పేద కటుంబాలకు వైఎస్సార్ కల్యాణమస్తు పథకం ఉంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇంటర్ క్యాస్ట వివాహం చేసుకున్న నాకు రూ.1.20 లక్షలు ఇచ్చారు. మా నాన్న ఇటీవల చనిపోయారు. వైఎస్సార్ బీమా పథకం ద్వారా రూ.లక్ష వచ్చింది. మా అమ్మ కృష్ణవేణికి ఇంటి స్థలం కూడా ఇచ్చారు.

-పల్లా. ఈశ్వరి, లబ్ధిదారు

### భారీగా పెరిగిన పెళ్ల కానుక సాయం

| కేటగిరి | టీడీపీ ప్రభుత్వం | ప్రస్తుత ప్రభుత్వం |
|---|---|---|
| ఎస్సీ | రూ.40 వేలు | రూ.1 లక్ష |
| ఎస్సీ కులాంతర వివాహం | రూ.75 వేలు | రూ.1.20 లక్షలు |
| ఎస్టీ | రూ.40 వేలు | రూ.1 లక్ష |
| ఎస్టీ కులాంతర వివాహం | రూ.75 వేలు | రూ.1.20లక్షలు |
| బీసీ | రూ. 35వేలు | రూ.50 వేలు |
| బీసీ కులాంతర వివాహం | రూ.50 వేలు | రూ.75 వేలు |
| మైనార్టీలు | రూ.50 వేలు | రూ.1 లక్ష |
| దివ్యాంగులు | రూ. 1 లక్ష | రూ.1.50 లక్షలు |
| భవన నిర్మాణ కార్మికులు | రూ.20 వేలు | రూ. 40 వేలు |

నియోజకవర్గంలో ఇలా ...

| మండలం | కల్యాణమస్తు లబ్ధిదారులు | విడుదలైన లబ్ధి |
|---|---|---|
| నిడదవోలు | 76 | రూ.10.95 లక్షలు |
| ఉండ్రాజవరం | 45 | రూ.33.45 లక్షలు |
| పెరవలి | 106 | రూ.82.40లక్షలు |
| నిడదవోలు పట్టణం | 57 | రూ. 37.60 లక్షలు |

## మున్సిపల్ కమిషనర్ బాధ్యతల స్వీకరణ


మున్సిపల్ కమిషనర్ రాంభూపాల్‌రెడ్డి

నిడదవోలు: ఎన్నికల బదిలీల్లో భాగంగా గుంటూరు జిల్లా రేపల్లె నుంచి బదిలీపై నిడదవోలు వచ్చిన మున్సిపల్ కమిషనర్ టి.రాంభూపాల్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాస్ పార్వతిపురం జిల్లా పార్వతిపురం మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణలను కమిషనర్ రాంభూపాల్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కొవ్వూరు: రాజమహేంద్రవరం బొల్లినేని (కిమ్స్) ఆసుపత్రిలో పని చేస్తున్న అంకిరెడ్డిపల్లి కొండారెడ్డి (37) రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలై గురువారం తెల్లవారు జామున మృతి చెందారు. ఈ నెల 25వ తేదీ రాత్రి విధులు ముగించుకుని 26వ తేదీ ఉదయం దేవరపల్లిలోని తన బంధువు ఇంటికి వెళ్లేందుకు మోటారుసైకిల్ బయలుదేరారు. గామన్ ఇండియా బ్రిడ్జి మొదటి స్తంభం వద్ద మోటారుసైకిల్ అదుపు తప్పడంతో రోడ్డుపై పడిపోయారు. దీంతో తలకి బలమైన గాయమై అపస్మారక స్థితికి చేరాడు. స్థానికులు ఆయన్ని రాజమహేంద్రవరం కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారు జామున మృతి చెందినట్లు మృతుడి తండ్రి అంకిరెడ్డిపల్లి సంటి కొండారెడ్డి తెలిపారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ సీహెచ్ బాబురావు తెలిపారు.

## రెండు బైక్‌లు ఢీ : వ్యక్తికి తీవ్రగాయాలు

నిడదవోలు రూరల్: రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్రగాయాలైనట్టు సమిశ్రగూడెం ఎస్సై ఎస్ఎన్‌వీవీ రమేష్ శుక్రవారం తెలిపారు. రాజమహేంద్రవరంకు చెందిన సుబ్బుగోస్వామి అనే యువకుడు బైక్‌పై ఈనెల 23వ తేదీన కానూరు వైపు నుంచి ఇంటికి వస్తుండగా నిడదవోలు మండలం మునిపల్లి వద్ద ఎదురుగా వస్తున్న బైక్‌లు ఎదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో సుబ్బుగోస్వామి తలకు తీవ్రగాయాలై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

## విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన

తాళ్లపూడి: యువత తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. తాళ్లపూడిలోని కరిబండి విద్యాసంస్థల ఆధ్వర్యంలోని డిగ్రీ కళాశాల విద్యార్థులకు గురువారం ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని, మంచి నాయకుడిని ఎన్నుకోవాడానికి ఇది మంచి అవకాశమన్నారు. కళాశాల డైరెక్టర్ కరిబండి త్రినాథ స్వామి, ప్రిన్సిపాల్ మురళి, ఆర్ఐ కిషోర్, అధ్యపకులు మాధవరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

తాళ్లపూడి: ఇంటర్ పరీక్షలకు పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ మొదటి సంవత్సరం 257 మంది, ద్వితీయ సంవత్సరం 183 మంది విద్యార్థులు ఒకేషనల్ మొదటి సంవత్సరం 93, ద్వితీయ సంవత్సరం 82 మంది పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్షలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్, చీఫ్ సూపరింటెండెంట్ పి.గౌరీనాథ్ తెలిపారు.

## జగనన్న లేఅవుట్ల స్థలాలకు రిజిస్ట్రేషన్లు

దేవరపల్లి: జగనన్న లే అవుట్లలో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుందని, ప్రతి లబ్ధిదారులు గ్రామ సచివాలయాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత తెలిపారు. గురువారం రాత్రి దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను మంత్రి తానేటి వనిత చేతుల మీదుగా అందజేశారు. మండలంలోని పల్లంట్ల గ్రామానికి చెందిన 139 మంది మహిళా లబ్ధిదారులకు ఆమె రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, ఎంపీపీ కేవీకే దుర్గారావు, సర్పంచ్ వెంకటరమణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్, ఎంపీటీసీ సభ్యుడు వెంకట్రాయుడు, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, తహసీల్దార్ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం జగన్‌తోనే సాధ్యం

హోం మంత్రి వనిత


సంజీవపురంలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి వనిత

గోపాలపురం: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని రాష్ట్ర హోం, విపత్తుల శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. మండలంలోని సంజీవపురం, దొండపూడి, సగ్గొండ పంచాయతీలలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకే, హెల్త్ క్లినిక్‌లను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మరలా జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ భాస్కరరావు, ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, మండల పార్టీ కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు, మహిళా కన్వీనర్ యండపల్లి కవిత, దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యురాలు ఆచంట అనసూయ, సర్పంచులు ఇళ్ల శ్రీరామమూర్తి, మల్లిపూడి అచ్చిబాబు, యండపల్లి శేఖర్‌బాబు, చిలకా లక్ష్మణస్వామి,పైడి శిరీష,పఠాన్ అన్వర్ భాషా మండల వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్లీ అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి కొనసాగిస్తాం

తాడిమళ్ల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తనయుడు వరుణ్‌సాయి


తాడిమళ్లలో వైఎస్సార్ సీపీకి మద్దతుగా ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే తనయుడు వరుణ్‌సాయి

నిడదవోలు రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచామని, మళ్లీ అవకాశం ఇస్తే, అభివృద్ధి కొనసాగిస్తామని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు తనయుడు వరుణ్‌సాయి అన్నారు. మండలంలోని తాడిమళ్ల గ్రామంలో వైఎస్సార్ సీపీకి మద్దతుగా గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లగా పరిపాలన సాగించారన్నారు. ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు హయంలో నిడదవోలు నియోజకవర్గంలో అవినీతి రహిత పాలన అందిస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేసి భారీ మెజార్టీలతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు, పార్టీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు మానుకొండ చంద్రబాబు, పార్టీ నాయకులు కటికిరెడ్డి నారాయణరావు, కాపకాయల సూర్యనారాయణ, తిరుమళ్ల దుర్గారావు, పెనుగొండ కృష్ణమోహన్, కొప్పుల రామదేవుడు తదితరులు పాల్గొన్నారు.

# నాన్న స్ఫూర్తితో

- డిప్యూటీ కలెక్టరుగా సువర్ణ
- నల్లజర్లలో ఎంపీడీఓగా శిక్షణ పొందుతున్న సువర్ణ


డిప్యూటీ కలెక్టరుగా శిక్షణ పొందుతున్న సువర్ణ

నల్లజర్ల: చదువులో కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఎంచుకున్న ఉద్యోగంలో స్థిరపడడం సులభమేనని అంటున్నారు రాజమహేంద్రవరానికి చెందిన సువర్ణ. గ్రూపు-1 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి శ్రీకాకుళం జిల్లాలో డిప్యూటీ కలెక్టరుగా ఎంపికయ్యారు. ప్రస్తుతం జిల్లాలో 2023 సెప్టెంబరు నుంచి 2024 సెప్టెంబరు వరకూ శిక్షణ పొందుతున్నారు. ఇందులో భాగంగా ఎంపీడీఓ శిక్షణ నిమిత్తం గత 15 రోజులుగా సువర్ణ నల్లజర్ల మండలంలో శిక్షణ పొందుతున్నారు. ఆమె తండ్రి ధర్మారావు రాజమహేంద్రవరంలో బిల్డర్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు ముగ్గురూ ఆడపిల్లలే. ఆ ముగ్గురిని ఒకోక్కొరూ ఒక్కో రంగంలో ఉండేలా చదివించారు. చిన్నప్పటి నుంచి చదువులో చురుగ్గా ఉండే సువర్ణను కలెక్టరు చేయాలనే అనుకున్నారు. ఆయన స్ఫూర్తితోనే ఆయన ఆశలను ఏ స్థాయిలోను ఒమ్ము చేయకుండా గ్రూప్-1లో అత్యుత్తమ ర్యాంకు సాధించారు. డిప్యూటీ కలెక్టరుగా నియమించిన తర్వాత వివిధ స్థాయిలలో వీఆర్‌ఏ, వీఆర్వో, తహసీల్దారు, ఆర్‌ఐగా ఇప్పుడు ఎంపీడీఓగా శిక్షణ పొందుతున్నట్టు చెప్పారు.

### పేదలకు సాయం చేయాల్నదే..

ఏ ఉద్యోగంలో చేరినా పేదలకు న్యాయం, సాయం చేయాలన్నదే తన అభిమతంగా చెబుతున్నారు సువర్ణ. సంపాదనే వృత్తి లక్ష్యం కాకుడదన్నది మా నాన్న చెప్పిన విషయం ఎప్పటికీ గుర్తుంచుకుంటానన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత ఎక్కడ ఉద్యోగం వచ్చినా పేదలకు సాయపడుతూ నాతండ్రి ఆశయాన్ని కొనసాగిస్తానని సువర్ణ వెల్లడించారు.

# జగన్‌తోనే సుపరిపాలన

- ఎమ్మెల్యే తలారి వెంకటరావు
- పెద్దేవంలో గడప గడపకు మన ప్రభుత్వం


పెద్దేవంలో ప్రభుత్వ పథకాలు వివరిస్తునర్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, పార్లమెంటరీ ఇన్‌చార్జి గూడూరి శ్రీనివాస్

తాళ్లపూడి: సుపరిపాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని కొవ్వూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకటరావు అన్నారు. పెద్దేవంలో గురువారం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ, కాపు జేఏసీ నాయకులు తోట రామకృష్ణ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే తలారి వెంకటరావు, రాజమహేంద్రవరం పార్లమెంటరీఅ భ్యర్థి గూడూరి శ్రీనివాసరావు, అధికారులు, నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, ఏఎంసీ వైస్ చైర్మన్ కొలిశెట్టి నాగేశ్వరరావు, మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మర్లు బండి అబ్బులు, వల్లభశెట్టి శ్రీనివాస్, సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, నాయకులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పథకాలు ఇంటికి అందించిన ఘనత వలంటీర్లదే


తాళ్లపూడిలో వలంటీర్లను సత్కరిస్తున్న తలారి వెంకటరావు, గూడూరి శ్రీనివాసరావు


తాళ్లపూడిలో సేవా రత్నలను సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ కొవ్వూరు, రాజమండ్రి ఇన్‌చార్జులు తలారి వెంకటరావు, గూడూరి శ్రీనివాసరావు

- పథకాలు ఇంటికి చేర్చిన ఘనత వలంటీర్లదే..
- తాళ్లపూడిలో వాలంటీర్లకు వందనం
- పాల్గొన్న వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాసరావు, కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే తలారి వెంకటరావు

తాళ్లపూడి: దేశంలో ఎక్కడా లేని విధంగా వలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా సంక్షేమ పథకాలను ప్రజల ఇంటి వద్దకు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాసరావు అన్నారు. తాళ్లపూడిలోని సాలస దమయంతి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మండల స్థాయి వలంటీర్లకు వందనం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, పార్లమెంటరీ అభ్యర్థి శ్రీనివాసరావుల చేతుల మీదుగా వలంటీర్లకు అవార్డులను అందజేశారు. మండలంలో ఇద్దరికి సేవా వజ్ర, ఐదుగురుకి సేవారత్న, 210 మంది వలంటీర్లకు సేవా మిత్ర పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గూడూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లగా ప్రభుత్వం పనిచేసిందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సొమ్ము ప్రజలకే చెందాలి అని పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందించాన్నారు. ఎమ్మెల్యే తలారి వెంకటరావు మాట్లాడుతూ వలంటీర్లు , సచివాలయ వ్యవస్థ దేశంలోని ఏ రాష్ట్రంలో లేదన్నారు. 4 లక్షల కోట్లు ప్రజలకు అందజేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లబశెట్టి శ్రీనివాస్, సర్పంచ్‌లు కొమ్మిరెడ్డి పరశురామారావు, గండి రాంబాబు, తిగిరిపల్లి వెంకటరావు, ఎల్లిన శివ, ఎంపీడీఓ వెంకటరమణ, తహసీల్దార్ శ్రీనివాస్, ఇవోపీఆర్డీ కేఎస్‌వీరన్న, వైఎస్సార్ సీపీ నాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

### అవినీతి తావు లేకుండా వలంటీర్ల సేవలు

చాగల్లు: దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి వలంటీర్, సచివాలయ వ్యవస్థలను ప్రవేశపెట్టి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తెలిపారు. నెలటూరు సీతారామ స్వామి కల్యాణ మండపంలో నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ప్రదానం చేశారు. మండలంలోని 255 మంది వలంటీర్లకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జుజ్జవరపు రామచంద్రరావు, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, మండల వైఎస్సార్ సీపీ గౌరవధ్యక్షులు, అధ్యక్షులు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, గేడా శ్యామ్, సొసైటీ అధ్యక్షులు సుంకర రాయుడు, గంగిశెట్టి వాసు, సర్పంచులు ఉన్నమట్ల మనశ్శాంతి, కొయ్యే మణి, గురువెల్లి కుమారి, కుదప రాంబాబు, ముప్పిడి మహాలక్ష్మి, మద్దుకూరి రవిప్రసాద్, మట్టా వెంకట్రావు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జగనన్న గుండెల్లో వలంటీర్లు


దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద వలంటీర్లను సత్కరిస్తున్న మంత్రి తానేటి వనిత


చాగల్లు మండల ఉత్తమ వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, నాయకులు

దేవరపల్లి: జగనన్న గుండెల్లో వలంటీర్లందరూ వజ్రాలేనని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. దేవరపల్లి మండలంలోని 320 మంది వలంటీర్లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం రాత్రి సేవా పురస్కారాలు అందజేసి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేవీకే దుర్గారావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి తానేటి వనిత ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. జగనన్నకు వలంటీర్, సచివాలయ వ్యవస్థ రెండు కళ్లు అని ఆమె తెలిపారు. వలంటీర్ల సేవలను గుర్తించిన సీఎం జగనన్న ప్రతి ఏటా సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్రాలుగా పురస్కారాలు అందిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ పద్మశ్రీలత, రాష్ట్ర పామాయిల్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఎం.గంగరాజు, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఆచంట అనసూయ, నియోజకవర్గ మహిళా విభాగం కన్వీనర్ గారపాటి రమాప్రభ, మండల సచివాలయాల కన్వీనర్ కుసులూరి వెంకటసతీష్, సొసైటీ అధ్యక్షులు కవల శ్రీనివాస్, మండల సేవాదళ్ చైర్మన్ మాధవరపు వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీలు కొర్లపాటి అరుణ, సాదే సుబ్బారావు, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ గడా రాంబాబు, ఎంపీడీఓ డీబీఆర్ కృష్ణంరాజు, తహసీల్దార్ ఆచారి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రక్తదానం

నిడదవోలు: పట్టణంలో వడ్డిల వీధిలో జ్యోతిర్మయి దివ్యాంగుల సంక్షేమ సంఘం 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సంఘ అధ్యక్షులు ర్యాలి సత్యనారాయణ (శివ) ఆధ్వర్యంలో గురువారం దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం, రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన సీఐ కె.వెంకటేశ్వరరావు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సంఘ అధ్యక్షుడు ర్యాలి సత్యనారాయణ మాట్లాడుతూ దివ్యాంగుల సంఘం ఏర్పాడి 15 ఏళ్లలో దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేశామన్నారు. రక్తదాన శిబిరంలో 20 మంది రక్తదానం చేశారు. నందూరి సీహెచ్ విశాలాక్షి, రమణ, బొమ్మిడి అప్పారావు, కృప, వర్మ, సునీత, సుధాకర్, భవాని, ఆదిలక్ష్మి, అంజి, రాఘవేందర్ రెడ్డి, నవీన, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో అవకతవకలుంటే కఠిన చర్యలు

సామాజిక తనిఖీ ప్రజావేదికలో డ్వామా పీడీ ముఖలింగం


ప్రజావేదికలో పనులపై చర్చిస్తున్న ముఖలింగం, అధికారులు

నల్లజర్ల: ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు చేస్తే కఠిన చర్యలు తప్పవని డ్వామా పీడీ ముఖలింగం సిబ్బందిని హెచ్చరించారు. మండలంలో 2022-23లో చేపట్టిన 731పనులకు రూ.8,90,82000 ఖర్చు చేశారు. ఇందులో వేతన దారులకు రూ.7,89,52000, మెటీరియల్ కాంపోనెట్‌గా రూ.1,11,15000 ఖర్చు చేశారు. దీనిపై ఈ నెల16వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సామాజిక తనిఖీ బృందం 15వ విడత ఆడిట్ నిర్వహించి గ్రామ సభలు నిర్వహించారు. గురువారం ఆ సంస్థ కార్యాలయం వద్ద జరిగిన ప్రజావేదికకు పీడీ హాజరయ్యారు. వివిధ గ్రామాల్లో నిర్వహించిన తనిఖీలపై డీఆర్పీలు సభలో వివరించారు. పలు గ్రామాలలో మస్టర్ షీట్లపై సంతకాలు లేకుండానే పేమెంట్లు చేశారన్నారు. గ్రామంలో ఉన్న చెరువును ఊరికి 5కిలోమీటర్ల దూరంలో ఉన్నట్టు చూపారన్నారు. 5 రోజుల పనికి 6 రోజులు పేమెంట్ చేయడం , వేతనదారులు పనికి రాకున్నా మస్తర్లు వేయడం తర్వాత కొట్టివేతలు, దిద్దుబాట్లు జరిగినట్టు గుర్తించారు. గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లపై తప్పిదాలను నెడుతున్నారని మేట్‌కు ఎటువంటి బాధ్యత ఉండదని పీడీ తేల్చి చెప్పారు. వర్క్‌వైజ్ ఫోటోలు జత చేయకలేదన్నారు. జాబ్‌కార్డ్స్ అప్‌డేషన్ జరగలేదు. తూర్పుచోడవరంలో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో జరిగిన సచివాలయం, ఆర్బీకే, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణ పనులకు సంబంధించి ఆడిట్‌కు ఎం.బుక్స్ ఇవ్వలేదని, ప్రజావేదికకు హాజరుకాకపోవడంపై పీడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాధనం మీ ఇష్టం వచ్చినట్టు ఖర్చుచేయడం తగదని, ప్రతీ పని జవాబుదారీగా ఉండాలని పీడీ సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ సబ్‌కలెక్టరు సువర్ణ, ఎంపీడీఓ నరేష్‌కుమార్, ఏపీడీ అప్పలరాజు, అంబుడ్స్‌మెన్ భాషా, సోషల్ ఆడిట్ నరేష్, ఏపీఓ రమణ తదితరులు పాల్గొన్నారు.